# కాంగ్రెస్‌ను నమ్మితే కారు చీకట్లే..



చారకొండలో ఎన్నికల ప్రచారంలో ప్రజలకు నమస్కరిస్తున్న ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

- ఓటమి భయంతోనే నాపై దాడులు
- ఓటుతో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి
- ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు
- చారకొండలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

చారకొండ, నవంబర్ 14 : కాంగ్రెస్‌కు ఓటు వేస్తే 3 గంటల కరెంట్, రైతుబంధు, రైతు బీమా పథకాలు రద్దు చేసి రైతుల జీవితాల్లో కారు చీకట్లు నింపుతారని, ఈ ఎన్నికలో ప్రజలు వారికి ఓటుతోనే తగిన బుద్ధి చెప్పాలని విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా విప్ గువ్వల చారకొండ, సిరుసనగండ్ల, మర్రిపల్లి, శాంతిగూడెం, అగ్రహారంతండా, తుర్కలపల్లి, తిమ్మాయిపల్లి, కమాల్‌పూర్, సారంబండ తండా తదితర గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా విప్ గువ్వల మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ అందాయని గుర్తు చేశారు. రైతుల కోసం 24 గంటల కరెంట్, రైతుబీమా, రైతుబంధు వంటి పథకాలు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ అందిస్తున్న మహనీయుడు కేసీఆర్ అన్నారు. మూడోసారి కేసీఆర్ సీఎం కాగానే రాష్ట్రంలో 93 లక్షల మంది తెల్ల రేషన్‌కార్డులున్న వారికి సన్న బియ్యం అందిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా గ్యాస్ సిలిండర్ రూ.400కే అందిస్తారని, ఆసరా పింఛన్లు విడుతల వారీగా రూ.5వేలకు పెంచుతున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధి నిరోధక పార్టీ అని, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ని కుట్రలు చేసినా మళ్లీ బీఆర్ఎస్‌దే గెలుపు అన్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక నాపై దాడులకు ఉసిగొల్పుతున్నారని ఆరోపించారు. నాకు ఊపిరి ఉన్నంత వరకు నియోజకవర్గ ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. మరో సారి ఆదరిస్తే గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని ప్రజలకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ గుండె నిర్మలా విజేందర్‌గౌడ్, సింగిల్ విండో చైర్మన్ గురువయ్య గౌడ్, రైతుబంధు మండల అధ్యక్షుడు గజ్జెయాదయ్యగౌడ్, సర్పంచులు యాతంశారదాశ్రీనివాస్, అనిశెట్టి శ్రీను, నరేందర్‌రెడ్డి, ప్రశాంత్‌నాయక్, సుజాత, నరేశ్‌నాయక్, లక్ష్మమ్మ, అలివేలుశ్రీనూ నాయక్, రాజూనాయక్‌తో పాటు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్, ఎంపీటీసీలు లక్ష్మణ్‌నాయక్, లలితాబాల్‌సింగ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



మేడిపూర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

# రైతును రాజును చేస్తాం..

- బీఆర్ఎస్‌తోనే గ్రామాలఅభి వృద్ధి సాధ్యం
- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి
- తాడూరుమ ండలంలో జోరుగాఎ న్నికల ప్రచారం

తాడూరు, నవంబర్ 14 : రైతును రాజుగా చూడాలన్నదే సీఎం కేసీఆర్ ఆశయం అని, అందులో భాగంగానే బీఆర్ఎస్ రైతుల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నదని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం మండలంలోని గుట్టలపల్లి నుంచి ఎన్నికల ప్రచారాన్ని ఎమ్మెల్యే మర్రి ప్రారంభించారు. అనంతరం పొల్మూరు, మేడిపూర్, ఆకునెల్లికుదురు, ఎంగంపల్లి, అల్లాపూర్, గుంతకోడూరు, ఇంద్రకల్ గ్రామాల్లో ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మర్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే రైతులకు ఎంతో మేలు జరిగిందన్నారు. రైతులకు 24 గంటల విద్యుత్, రైతుబంధు, రుణమాఫీతో పాటు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉంటేనే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు, డబుల్ బెడ్‌రూం ఇండ్లతోపాటు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మూడు గంటల విద్యుత్ వస్తుందని, ప్రజలు మూడు గంటల కరెంట్ కావాలా.. 24 గంటల కరెంట్ ఇచ్చే బీఆర్ఎస్ కావాలో ఆలోచించుకోవాలన్నారు. ప్రధానంగా ఎన్నికలప్పుడే మన దగ్గరికి వచ్చే నాయకులను కాకుండా నిత్యం ప్రజల్లో ఉంటూ మీ యోగక్షేమాల కోసం నిరంతరం పనిచేసే నాయకులకు అండగా నిలవాలని, అందులో భాగంగా బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి ఆశ్వీరదించాలని ఎమ్మెల్యే మర్రి ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవి, వైస్ ఎంపీపీ శివలీల, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు యార రమేశ్, సర్పంచులు నాగయ్య, కృష్ణవేణి, కృష్ణమ్మ, నాయకులు పర్వతాలు, బాలగౌడ్, లక్ష్మయ్య, శేఖర్‌గౌడ్, మశన్న, పరమేశ్వర్‌రెడ్డి, బాల వెంకటయ్య, ఎంపీటీసీలు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



ఊర్కొండలో లక్ష్మారెడ్డికి బొట్టుపెట్టి స్వాగతం పలుకుతున్న మహిళ

# ప్రజలు ఆలోచించాలి

- అభివృద్ధి చేసేవారికి అండగా నిలవాలి
- కాంగ్రెస్ వస్తే మళ్లీ చీకటి రోజులు
- జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి

ఊర్కొండ, నవంబర్ 14 : ప్రజలు ఎవరు అభివృద్ధి చేస్తున్నారో.. ఎవరూ అభివృద్ధిని అడ్డుకుంటున్నారో ఆలోచించి ఓటు వేయాలని జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి సూచించారు. అభివృద్ధి చేసే వారికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని ఊర్కొండ, తిమ్మన్నపల్లి, రేవల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ ఇచ్చే మూడు గంటల కరెంట్ కావాలా.. బీఆర్ఎస్ ఇచ్చే 24 గంటల కరెంట్ కావాలో తేల్చుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ చీకటి రోజులు వస్తాయని, కరెంట్ సక్రమంగా లేకపోతే కనీసం తాగడానికి నీళ్లు దొరకని దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడుతుందని చెప్పారు. వారు చెప్పే ఆరు గ్యారెంటీలు ఏమో గాని ఐదేండ్లలో ఆరు మంది ముఖ్యమంత్రులు మారడం మాత్రం ఖాయమని ఆయన ఎద్దేవా చేశారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి సుమారు పది సార్లు అధికారంలో ఉండి ప్రజలకు ఏం చేశారో చెప్పాలని వారిని ప్రజలు నిలదీయాలన్నారు. ఇప్పుడు మరోసారి అవకాశం ఇవ్వండి అని వస్తున్నారని, వారు వస్తే రైతులను, రాష్ట్రాన్ని ఆగం చేస్తారనే విషయాన్ని ప్రజలు గుర్తించుకోవాలని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే రైతుబంధు, ఆసరా పింఛన్లు రెట్టింపు చేసుకోవడంతోపాటు ప్రతి ఒక్కరికీ రూ.15లక్షల వరకు ఆరోగ్య ధీమా కల్పించడంతోపాటు ప్రతి కుటుంబానికి రూ.5లక్షల కేసీఆర్ బీమా అందించనున్నట్లు చెప్పారు. అదేవిధంగా సిలిండర్ రూ.400కే అందించి మహిళలకు రూ.3 వేల భృతిని కూడా అందిస్తుందని ఆయన వివరించారు. ప్రజలు అభివృద్ధి చేసే బీఆర్ఎస్‌కు అండగా నిలిచి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు.

# నియంతలను తరిమి కొడదాం

- అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి
- ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి
- జూపల్లి అనుచరుడు నాగశేషయ్యతోపాటు కాంగ్రెస్ కార్యకర్తలు చేరిక

కోడేరు, నవంబర్ 14 : కొల్లాపూర్ నియోజకవర్గాన్ని 19 ఏండ్లపాటు నిరంకుశ పాలను సాగించిన నాయకులను ఈ ఎన్నికల్లో మరో సారి తరిమికొడదామని కొల్లాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని జనుంపల్లి గ్రామానికి చెందిన మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన అనుచరుడు కాంగ్రెస్ నాయకులు జోగు నాగశేషయ్యతో పాటు మరో 20 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి, ఎన్నికల ఇన్‌చార్జి డాక్టర్ కురుమ విజయ్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా వారికి గులాబీ కండవాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 19 ఏండ్లు కొల్లాపూర్‌ను పరిపాలించిన మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు హయాంలో జరిగిన అరాచకాలు నియంత పాలనలో జరిగిన అమానుషాలు ఇప్పటికీ ప్రజలు మర్చిపోలేదన్నారు. అలాంటి స్వార్థ నాయకులను మీ అమూల్యమైన ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని కోరారు. దోపిడీ దారులను కబ్జాకోరులను బ్యాంక్ దొంగలను కొల్లాపూర్ ప్రాంతం నుంచి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి కొల్లాపూర్ ప్రాంతఅభివృద్ధే లక్ష్యంగా పని చేశానని చేసిన అభివృద్ధి పనులు కండ్ల ముందే ఉన్నాయని ఈ ఎన్నికల్లో మరో సారి నాకు అవకాశం కల్పించి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ నాయకుల తీరునచ్చక తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొల్లాపూర్ జరుగుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలోకి క్యూ కడుతున్నారన్నారు. తమను నమ్ముకొని గులాబీ దళంలోకి వస్తున్న నాయకులను కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో జోగు నాగశేషయ్య, రాములు, ఉస్సేన్, కిష్టయ్య, వీరస్వామి, శ్రీను, వెంకటయ్య, శేషయ్య, గాలయ్య, ఊషన్న, తిరుపతయ్య, దుడుమయ్య, శేషయ్య ఉన్నారు. కార్యక్రమంలో విండో డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మిద్దె కృష్ణయ్య, బీఆర్ఎస్ నాయకులు మిద్దెల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లోకి

పెద్దకొత్తపల్లి, నవంబర్ 14 : కొల్లాపూర్‌లో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని చూసే వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్ చేరుతున్నారని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చంద్రకల్‌కు చెందిన పలువురు ఎమ్మెల్యే బీరం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కదిరి శ్రీనివాస్‌రెడ్డి, రవిస్వామి ఉన్నారు.



ఎమ్మెల్యే బీరం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీల కార్యకర్తలు



ఆమనగల్లులో బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరుతున్న కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

# అభివృద్ధికి పట్టం కట్టండి

- 19న కల్వకుర్తిలో సీఎం కేసీఆర్ సభ
- ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఆమనగల్లు, నవంబర్ 14 : నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీకి నియోజకవర్గ ప్రజలు పట్టం కట్టలాని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. ఆమనగల్లు మండలంలోని మంగళపల్లి గ్రామం లో వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు (శ్రీనివాసకాలనీ, బుడగజంగాల కాలనీ)బీఆర్ఎస్ యువ నాయకుడు గుజ్జరి గోపి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారానికి రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో గత కాంగ్రెస్ పాలనలో కరెంట్ కష్టాలు ఉండేవాని ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా 24గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్న సీఎం కేసీఆర్‌కు రాష్ట్ర ప్రజలందరూ అండగా ఉండాలన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని దళితబంధు పథకం ప్రవేశపెట్టి దళితులను ఆర్థికంగా ఎదిగేందుకు ఎంతో దోహదపడ్డ గొప్ప నాయకుడు కేసీఆర్ అని ఆయన కొనియాడారు. బీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టి మ్యానిఫెస్టో చూసి ప్రతిపక్షాల నాయకులకు నిద్ర కూడా పట్టడం లేదన్నారు. రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకుల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైందని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ 100 పైగా సీట్లు గెలవడం ఖాయం మన్నారు. ఈ నెల 19న ఎన్నికల ప్రజా ఆశీర్వాదసభ కల్వకుర్తిలో లక్ష మందితో నిర్వహిస్తున్నట్లు సభకు సీఎం కేసీఆర్ రానున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్, వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, గిరియాదవ్, మున్సిపల్ బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు పోనుగోటి అర్జున్‌రావు, నేనావత్ పత్యానాయక్, బీఆర్ఎస్ మైనార్టీ విభాగం అధ్యక్షుడు సయ్యద్ ఖలీల్, సీనియర్ నాయకులు కోట శ్రీనివాస్, రైతుబంధు సమితి అధ్యక్షుడు నిట్ట నారాయణ, ఎంపీటీసీ కుమార్, ఎంగలి రఘు, ఉప్పుల రాములు, జహంగీర్, జంతుక అల్లాజీ, వస్పుల సాయిలు, ఎనుమల్ల రమేశ్, తోట కృష్ణ పాల్గొన్నారు.